


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY

Accredited by NAAC With 'A' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్ : 0891-2844000

June 04 - 10, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 69 | పేజీలు : 7


# ఓవరాల్ కేటగిరిలో ఏయూకు 76వ ర్యాంక్

తొలి ఏడాదిలోనే ఏయూ ఆ-హబ్‌కు 11-50 బ్యాండ్‌లో స్థానం

రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాల కేటగిరిలో 43వ స్థానం

ఏయూ ఫార్మశీ కళాశాలకు ఆలిండియాలో 22వ ర్యాంకు

ఏయూ ఇంజినీరింగ్ కళాశాలకు 94వ ర్యాంకు

వెల్లడించిన ఎన్ఐఆర్ఎఫ్



**ఏయూ న్యూస్, జూన్ :** జాతీయ స్థాయిలో కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేం వర్కు (ఎన్ఐఆర్ఎఫ్) ఇటీవల 2023 ఆలిండియా ర్యాంకింగ్స్ విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయిలో మరోసారి తన సత్తాను నిరుపించుకుంది. జాతీయ స్థాయిలో ఓవరాల్ కేటగిరిలో 76వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయిలో విశ్వవిద్యాలయాల విభాగంలో 43వ స్థానాన్ని సాధించింది సత్తాచాటింది. పార్మశీ కళాశాల స్థాయిలో ఏయూ ఫార్మశీ కళాశాల ఆలిండియాలో 22వ స్థానంలో నిలిచి సత్తా చాటగా ఇంజినీరింగ్ కళాశాల కేటగిరిలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల 94వ ర్యాంకు సాధించి దేశంలో ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటిగా నిలిచింది. నూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఈ ర్యాంకింగ్లను ఇటీవల ప్రకటించగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ హాజరై అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల కేటగిరిలో ఏయూ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలచింది. దేశ వ్యాప్తంగా 2478 విద్యాసంస్థలు **తరువాయి 2 లో**

# ఏయూ అంకుర సంస్థకు అరుదైన అవకాశం

తారా మండల్ స్పేస్ స్టార్టప్ కు అంతర్జాతీయ గుర్తింపు

ప్యారిస్ పీస్ ఫోరంతో కలిసి పనిచేసేందుకు ఆహ్వానం



వివరాలు 2లో

# ప్రశాంతంగా ముగిసిన ఏపీ పీజీసెట్ ప్రవేశ పరీక్షలు

పరీక్షలను ప్రారంభించిన రెక్టార్ ఆచార్య కె.సమత

త్వరలో ఫలితాలు విడుదలకు సన్నాహాలు


**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రప్రదేశ్ గ్రాడ్యుయేట్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2023ని పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఎపిఎస్‌సిహెచ్ఇ తరపున ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు సంబంధించిన పోర్టల్ పాస్‌వర్డ్‌ను ఆవిష్కరించి ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత ఈ ప్రవేశ పరీక్షలను ప్రారంభించారు. జూన్ 6వ తేదీన ప్రారంభమైన ఈ ప్రవేశ పరీక్షలు జూన్ 10వ తేదీ వరకు కొనసాగాయి. ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుంచి 2.30 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో 36 కేంద్రాలు ఏర్పాటు చేయగా హైదరాబాద్‌లో సైతం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అభ్యర్థులు నెట్ సంబంధిత హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకొనే వెసులుబాటు కల్పించారు. దీంతో పాటు హాల్ టిక్కెట్‌తో పాటు ఒరిజినల్ ఐడి ప్రూఫ్ ఉన్నవారినే పరీక్షలకు అనుమతించారు. పరీక్ష హాల్‌లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించలేదు. ఇలా పక్కా ఏర్పాట్లుతో ఈ ఏడాది ప్రవేశ పరీక్షలను ఆంధ్రవిశ్వవిద్యాలయం పక్కా ప్రణాళికతో పూర్తిచేసింది. ఎపిపిజిసెట్ 2023 కన్వీనర్ ఆచార్య సిహెచ్‌వివిఎస్ బాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ ప్రవేశ పరీక్షలు పగడ్భందిగా నిర్వహించడం పట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్‌లు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ పరీక్షల ఫలితాలు వీలైనంత త్వరగా విడుదల చేసే దిశగా ముందకు సాగాలని సూచించారు.



# జాతీయ సదస్సుకు హాజరు కావాలని కేంద్ర మంత్రికి ఆహ్వానం

జూలై 1,2 తేదీల్లో డిజైన్ థింకింగ్ అంశంపై జాతీయ సదస్సు

ఏయూ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో నిర్వహణ




**ఏయూ న్యూస్, జూన్ :** జూలై 1, 2 తేదీల్లో ఆంధ్రా యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖల సహాయ మంత్రి నారాయణస్వామిని ఏయూ యంత్రాంగం కోరింది. ఈ మేరకు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్, అంబేద్కర్ చైర్స్ ప్రొఫెసర్ ఆచార్య జేమ్స్ స్టీపెన్ ఇటీవల ఆయన్ని కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. 'డిజైన్ థింకింగ్' అనే అంశంపై ఈ రెండు రోజుల జాతీయ సదస్సు జరుగుతుండగా ఏయూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సూచనల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ మంత్రి నారాయణ స్వామిని ఈ నెల 6వ తేదీన న్యూఢిల్లీలో కలిసి సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానించారు. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ గత ఏడాది కాలంగా అంబేద్కర్ పీఠం ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను ఈ సందర్భంగా కేంద్రమంత్రికి వివరించారు. ఇందుకు సూత్రప్రాయంగా అంగీకరించిన మంత్రి.. సదస్సుకు సంబంధించిన పూర్తి వివరాలను తనకు పంపాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఏయూ రిజిస్ట్రార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ సులైమాన్ తాడిరీతు పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## మాతా మాల్దే మసారో కి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ , కామర్స్ విభాగంలో పరిశోధన చేసిన మాతా మాల్దే మసారోకి కామర్స్ మేనేజ్ మెంట్ విభాగంలో డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో మాతా మాల్దే మసారోకి పిహెచ్‌డి ప్రొసీడింగ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి అందజేశి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు కామర్స్ మేనేజ్‌మెంట్ ఆచార్య వెంకటేశ్వర్లు తోపాటు విభాగంలో ఉన్న పరిశోధకులు, విద్యార్థులు, ఆచార్యులు విదేశీ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## మహ్మద్ ముస్తఫా కి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, కామర్స్ విభాగంలో పరిశోధన చేసిన మహ్మద్ ముస్తఫా కి డాక్టరేట్ లభిచింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో మహ్మద్ ముస్తాఫాకి డాక్టరేట్ సంబందించిన ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు డాక్టర్ పి. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మహ్మద్ ముస్తఫా విజయవంతంగా పరిశోధన చేసారు. ఈసందర్భంగా ఆ విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు ముస్తఫాకి అభినందనలు తెలిపారు.

## విద్య విభాగంలో నీలవేణికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్య విభాగం పరిశోధక విద్యార్థిని బి.నీలవేణికి ఏయూ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు టి.షారోన్ రాజు పర్యవేక్షణలో ‘ ఏ స్టడీ ఆన్ ద జాబ్ శాటిసిఫేక్షన్ ఆఫ్ టీచర్స్ అండ్ అకడమిక్ ఎచీవ్‌మెంట్ ఆఫ్ స్టూడెంట్స్ ఇన్ మోడల్ స్కూల్స్ ఆఫ్ నార్త్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్’ అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను నీలవేణి స్వీకరించారు.

## వారం రోజుల శిక్షణ



**ఏయూ న్యూస్, జూన్ :** వరంగల్ ఎన్ఐటీ సహకారంతో ఆంధ్రా యూనివర్సిటీ వాతావరణ, సముద్ర శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏయూలో వారం రోజుల పాటు ఆర్ అండ్ ఈ (ఎస్టీయూటీఐ)పై శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. సోమవారం ఏయూ సైన్స్ కళాశాలల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో వరంగల్ ఎన్ ఐటీ కోఆర్డినేటర్ జి.ఎస్.ఆర్.సంజీవి ముఖ్య వక్తగా పాల్గొనగా, ఆచార్య పి.సునీత తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 16,17 తేదీల్లో యోగా సదస్సు



**ఏయూ న్యూస్, జూన్ :** తొమ్మిదో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నికులు ఆచార్య ఒ.ఎస్.ఆర్. ఈ నెల 16, 17 తేదీల్లో ఆచార్య ఓ.ఎస్.ఆర్. భానుకుమార్ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఈనెల 6వ తేదీన ఏయూ వీసీ ఛాంబర్ లో ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి తో యోగా సంబందిందిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఆచార్య భానుకుమార్, డాక్టర్ ఆర్.తులసీరావుతో కలిసి పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ యోగిక్ సైన్సెస్ ఏయూ ఈ యోగా సెమినార్‌ల నిర్వహణకు రూ.2.5 లక్షలు మంజూరు చేసింది. కాపల్లిలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ యోగిక్ సైన్సెస్, యోగా విలేజ్ (ఏయూ), అనుబంధ కేంద్రాల్లో ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆచార్య భానుకుమార్ తెలిపారు.

## ఏయూ అంకుర సంస్థకు అరుదైన అవకాశం

**ఏయూన్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల అభివృద్ధి చేసిన అంకుర సంస్థకు అరుదైన అవకాశం లభించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ ఏర్పాటు చేసిన ‘ఆహబ్ ద్వారా ఇక్కడి విద్యార్థులు ‘తార మండల్ ‘ పేరుతో ఓ స్పేస్ స్టార్టప్ ను అభివృద్ధి చేశారు. అంతరిక్షంలో పెరిగిపోయిన వ్యర్థాలను నివారించడమే లక్ష్యంగా ఈ అంకుర ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. గత కొన్నేళ్లుగా విజయవంతంగా ఎక్కడ విద్యార్థులు ప్రాజెక్ట్ ను అభివృద్ధి చేయడంతో ప్రస్తుతం ఆ ప్రాజెక్టుకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ ప్రాజెక్టును కార్యరూపంలోకి తెచ్చేందుకు తమతో కలిసి పనిచేయాలని ఫ్రాన్స్ కు చెందిన ‘ప్యారిస్ పీస్ ఫోరం (పి.పి.ఎఫ్) ఇటీవల ఈ స్టార్టప్ నిర్వాహకులకు ఆహ్వానం పలికింది. ప్యారిస్ పీస్ ఫోరం సంస్థ అంతరిక్షంలో పేరుకుపోతున్న వ్యర్థాలను నిర్మూలించే దిశగా పనిచేస్తోంది. ఈ సంస్థతో ఇప్పటివరకు మన దేశం నుంచి కేవలం మూడు సంస్థలు మాత్రమే కలిసి పనిచేసే అవకాశాన్ని దక్కించుకున్నాయి. ఇప్పుడు ఏయూ విద్యార్థుల అంకుర సంస్థ తార మండల్ కు ఈ అవకాశం దక్కడంపై సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తార మండల్ నిర్వాహకులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ప్రశంసించారు. ఈ అరుదైన అవకాశాన్ని నిర్వాహకులు ఇటీవల వీసీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తన కార్యాలయంలో వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తారా మండల్ అంకుర సంస్థ నిర్వాహకులు వినీల్ జడ్సన్, ఎం.గౌతమ్, డి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓవరాల్ కేటగిరిలో ఏయూకు 76వ ర్యాంక్

▶▶ మొదటి పేజీ తరువాయి

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్‌లో భాగం కాగా ఏయూ కేంద్ర విశ్వవిద్యాలయాలతో పోటీ పడి అత్యుత్తమ స్థానాలను సాధించింది. గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభివృద్ధి చేసిన విధానం అత్యుత్తమ ర్యాంకుల సాధనకు ఎంతగానో ఉపయుక్తంగా నిలిచినట్లు ఈ సందర్భంగా ఏయూ వర్గాలు వెల్లడించాయి.

ఎన్ఐఆర్ఎఫ్ ఇన్నోవేషన్ ర్యాంకింగ్స్ విభాగంలో తొలి సంవత్సరంలోనే ఆంధ్రవిశ్వవిద్యాలయం 11-50బ్యాండ్‌లో స్థానం దక్కించుకుంది. ఏయూలో ఆ హబ్ ప్రారంభించిన తొలి సంవత్సరంలోనే ఇన్నోవేషన్ రంగంలో ఇటువంటి అత్యుత్తమ స్థానాన్ని ఏయూ సాధించడం పట్ల సర్వాత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నాక్ చైర్మన్ సహస్రబుద్దే నుంచి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్ ధృవపత్రాలతో పాటు దీనికి సంబంధించిన ఉత్తర్వులు రిజిస్ట్రార్ అందుకున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ఏడు సూత్రాలు



**ఏయూ న్యూస్, జూన్ :** పర్యావరణ పరిరక్షణకు ఏడు సూత్రాలు అనే అంశంపై ఆంధ్రాయూనివర్శిటి ఎన్ఎస్ఎస్ విభాగం కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈసందర్భంగా ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత ఏడు సూత్రాలు అంశంపై పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాల లు, యూనివర్శిటి స్థాయిలో పర్యావరణం పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నారని ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారులను అభినందించారు. వ్యర్థాలను తగ్గించాలని, విద్యుత్ ను ఆదాచేయాలని, నీటిని సంరక్షించాలని, ఈ వ్యార్థాలను తగ్గించాలని, ఆరోగ్యకరమైన జీవన శైలికి ఏకకాలంలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ఆరోగ్యకరంగా ఉండాలంటే మంచి ఆహార నియమాలుపాటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరనాద్ తదితరులు పాల్గొన్నారు.







# ఏయూ క్యాంపస్‌ను పర్యావరణహితంగా తీర్చిదిద్దాలి



## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, జూన్ :** ప్లాస్టిక్ రహితంగా పర్యావరణహితంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దడం జరుగుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనం చేరువలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి, ఉసిరి, బాదం, మర్రి తదితర మొక్కలను నాటారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, విద్య విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు, ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆచార్య పి. అర్జున్, ఆచార్య ఎన్. విజయ్ మోహన్, ఆచార్య అప్పల నాయుడు, ఆచార్య సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డి, ఆచార్య కె. బసవయ్య, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఔషధ మొక్కలు పెంచుతాము..**

వర్సిటీలో వివిధ ప్రాంతాలలో ఔషధ మొక్కలను పెంచే దిశగా కృషిచేస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఏయూ అడ్వాన్స్డ్ సైన్స్ భవన్ చేరువలో ఏర్పాటు చేసిన తులసి వనంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఆచార్యులు, ఉద్యోగులు పాల్గొని స్వయంగా ఏకకాలంలో పదుల సంఖ్యలో తులసి మొక్కలను నాటారు. విభిన్న రకాల తులసి మొక్కలను ఇక్కడ నాటి వనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇదే తరహాలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ త్వరలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, హార్టికల్చర్ డీన్ ఆచార్య జి.వీర్రాజు, ఐఏఎస్ ప్రిన్సిపాల్ ఆచార్య ది. శోభశ్రీ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాస రావు, శ్రీధర్ బాబు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**ఏయూ న్యూస్, జూన్ :** మన భూమి యొక్క రక్షణ కోసం అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మొట్టమొదట 1972లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీచే స్థాపించబడింది అప్పటి నుండి, 150కి పైగా దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకోవడానికి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మన భూమి యొక్క రక్షణ కోసం అవగాహన పెంచడానికి ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన రోజు. 1972లో మానవ పర్యావరణంపై స్టాక్‌హోమ్ కాన్ఫరెన్స్ ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా స్థాపించబడినప్పటికి, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు పర్యావరణ ప్రజా ప్రయోజనాల కోసం అతిపెద్ద వేదికగా జరుపుకుంటున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను పరిమితం చేయడానికి, ప్లాస్టిక్ పొల్యూషన్ ప్రాక్టికల్ గైడ్ నువిడుదల చేయడం కాలుష్యం అనే హ్యాష్ట్యాగ్ క్రింద సోషల్ మీడియా పోస్ట్‌లను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ నెపథ్యంలో సంవత్సరానికి 400 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉత్పత్తి చేయబడుతుంది, 10శాతం కంటే తక్కువ రీసైకిల్ చేయబడి, ప్రతి సంవత్సరం 19-23 మిలియన్ టన్నులు నీటి వనరులలో కలుస్తుంది. మానవులకు, జంతువులకు, నీటి లో నివసిస్తున్న తాబేళ్లు కు మైక్రోప్లాస్టిక్స్ ఆరోగ్యానికి కూడా ముప్పు కలిగిస్తున్నాయి. ప్రతి వ్యక్తి సంవత్సరానికి 50 వేల ప్లాస్టిక్ కణాలను వినియోగిస్తున్నట్లు అంచనా ఉంది.

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2023: థీమ్**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క 50వ వార్షికోత్సవాన్ని "ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారాలు" అనే థీమ్ తో నిర్వహించారు. మునుపటి సంవత్సరాలలో, థీమ్లలో "బీట్ ఎయిర్ పొల్యూషన్" "బయోడైవర్సిటీ" "ఎకోసిస్టమ్ రిస్టోరేషన్" ఉన్నాయి. ఈవెంట్లు మరియు కార్యకలాపాలను సిద్ధం చేయడం ప్లాన్ చేయడం కోసం థీమ్ చాలా నెలల ముందుగానే ప్రకటించబడుతుంది. ప్రతి సంవత్సరం, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం కూడా ప్రపంచపర్యావరణ దినోత్సవం కోసం పోస్టర్ ను విడుదల చేస్తుంది. ఈ పోస్టర్లు ఎంచుకున్న థీమ్ అవగాహన పెంచడం కమ్యూనిటీలలో చర్య తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. పోస్టర్లు ప్రపంచవ్యాప్తంగా పంపిణీ చేయబడ్డాయి. వ్యక్తులు సంస్థలు తమ ఇళ్లు, కార్యాలయాలు బహిరంగ ప్రదేశాల్లో వాటిని ప్రదర్శించడానికి ప్రోత్సాహం కల్పించారు.

ఈ చారిత్రాత్మక సమావేశం సహజ ప్రపంచాన్ని రక్షించడానికి సంరక్షించడానికి ప్రపంచ ప్రయత్నాలకు మార్గం సుగమం చేసింది, ఈసందర్భంగా ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఐఎఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ, ఇంటర్నేషనల్ వసతి గృహం మహిళా విభాగం వార్డెన్ డాక్టర్ రాజమాణిక్యం తదితరులు పాల్గొన్నారు.









## ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ...

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ విభాగం ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ క్రీడా మైధానం చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సూచనలు మేరకు విభాగంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. క్రీడా మైదానం చుట్టూ రావి, ఉసిరి, మారేడు తదితరమొక్కలు నాటాలని వీసీ సూచన మేరకు జూలై మొదటి వారంలో ప్లాంటేషన్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ చార్టెడ్ ఎకౌంటెంట్ ఎల్.కార్తీక్, ఆధ్యాత్మికవేత్త సిహెచ్‌వి నిర్మల సాయి, పరిశోధకులు, వ్యాయామ విద్యా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిజిక్స్ విభాగ పూర్వ విద్యార్థులు రూ.1.22 లక్షలు సహకారం



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగం పూర్వ విద్యార్థులు 1975-1977 బ్యాచ్ ఫిజిక్స్ విభాగానికి రూ 1.లక్ష 22వేల రూపాయలు చెక్కును ఎలక్ట్రానిక్స్ ల్యాబ్ పరికరాలు కొనుగోలు కు ఫిజిక్స్ విభాగంలో విభాగాధిపతి డి.బి. వెంకటాద్రికి ఆచార్య టి. అరుణమణి అందజేశారు. ఈసందర్భంగా విభాగాధిపతి డి.బి వెంకటాద్రి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు విభాగానికి అందించిన నిధులు ఎలక్ట్రానిక్స్ పరికరాలు కొనుగోలు చేసామని, ఎంఎస్సీ ఫిజిక్స్ విద్యార్థులకు, పరిశోధకులకు ఎంతో అవసరం ఉందన్నారు. ఈ పరికరాలు పూర్వ విద్యార్థులు అందించడం వలన విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. మూడు ఓసిల్లో స్కోప్, మూడు ఫంక్షన్ జనరేటర్లు, మూడు పవర్ సప్లైలు రెండు డిజిటల్ ఎలక్ట్రానిక్స్ లాబ్ కోసం బహుళ మీటర్లు కొనుగోలు చేసి ల్యాబ్ లో విద్యార్థులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈసందర్భంగా ఆయన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేసారు.








## ఏయూ ఉన్నత్ భారత్ అభియాన్ సెంటర్ ద్వారా..

# 660 గ్రామాలను దత్తత



**ఏయూ న్యూస్, జూన్ :** గ్రామీణ కళలు, హస్తకళలను ప్రోత్సహించడానికి ఉన్నత భారత్ అభియాన్ ఒక ప్రధాన కార్యక్రమమని యుబిఏ ఏయూ రీజినల్ కో ఆర్డినేటర్ పావని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో విద్యార్థుల సాధికారత కోసం ఉన్నత్ భారత్ అభియాన్ దోహదపడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 660 గ్రామాలను దత్తత తీసుకుని పనిచేస్తున్నట్లు తెలిపారు. వీటిలో భాగంగా బుధవారం తంతడి గ్రామం చేతివృత్తిదారులతో పావని మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా తంతడి గ్రామంలో ప్రశాంతి పాలిటెక్నిక్, ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో క్లే క్రాఫ్ట్ (కుండల తయారీ) ఇన్నోవేషన్ హబ్ అనే అంశంపై భారత ప్రభుత్వం ఉన్నత భారత్ అభియాన్ కోసం నిధుల కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పరిశీలన లో ఉన్నట్లు తెలిపారు. గ్రామీణ కళలు, హస్తకళలను ప్రోత్సహించడంపై ఉన్నత భారత్ అభియాన్ దృష్టి సారిస్తుందని చెప్పారు అందులో ఉన్నత విద్యా సంస్థ బాగుండాలని ఆమె అన్నారు. ప్రతి ఉన్నత విద్యా సంస్థ ఐదు గ్రామాలను దత్తత తీసుకుంటే, ఆ గ్రామంలో హస్తకళలను ప్రోత్సహించేందుకు ఉన్నత భారత్ అభియాన్ నిధులు కు ప్రతిపాదనలు చేస్తామని ఆమె తెలియజేశారు. ప్రశాంతి పాలిటెక్నిక్ ఉన్నత భారత్ అభియాన్ దత్తత గ్రామం తంతడి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చేతి హస్తకళలతో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.









## ప్రగ్యా ఇన్ హౌస్ జర్నల్‌ను ప్రారంభం



**ఏయూ న్యూస్, జూన్ :** విశాఖపట్నం చాప్టర్ ఇటీవలే ప్రగ్యా ఇన్ హౌస్ జర్నల్‌ను ప్రారంభించింది. ఈ జర్నల్ కథనాలు, ఇంటర్వ్యూలు, పుస్తక సమీక్షలు మరియు పరిశ్రమలోని ఇటీవలి పోకడలను పరిశ్రమ విద్యావేత్తల ద్వారా ప్రచురిస్తుంది. ఐఎస్‌టిడి విశాఖపట్నం చాప్టర్‌లో దాదాపు 600 మంది జీవితకాల సభ్యులు ఉన్నారు. చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఓఆర్ఎం రావు, ఐఎస్‌టిడి విశాఖపట్నం చైర్మన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు కూడా అయిన ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పిజిడివి ప్రసాద్ రెడ్డికి జర్నల్ మొదటి కాపీని అందించారు. ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణమోహన్‌కు కూడా చైర్మన్ పత్రిక ప్రతిని అందించారు. జర్నల్ వారిద్దరిచే ప్రశంసించబడింది ఐఎస్‌టిడి విశాఖ పట్నం చాప్టర్‌కు వారి శుభాకాంక్షలను తెలియజేసింది.

# అంబేద్కర్ చైర్ ప్రగతిపై నివేదిక

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం అంబేద్కర్ చైర్ నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికను కేంద్ర సామాజిక శాఖ మంత్రి, అంబేద్కర్ ఫౌండేషన్లకు ఏయూ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. జేమ్స్ స్టీఫెన్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్లు సమర్పించారు. న్యూఢిల్లీలో జరిగిన సమీక్ష సమావేశంలో ఏయూలోని అంబేద్కర్ చైర్ సాధించిన ప్రగతిపై సమగ్ర నివేదికను సమర్పించారు. అంబేద్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ వికాస్ త్రివేది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్స్ ఇంచార్జ్ సుధీర్ హిల్యాన్ కు నివేదిక ప్రతులను ఈ రోజు అందజేశారు. ఏయూ అంబేద్కర్ చైర్ తరఫున ఇప్పటి వరకు 12 పబ్లికేషన్స్, మూడు పేటెంట్లు గ్రాంట్ కావడం, ఇండియన్ పేటెంట్ జర్నల్స్ ఆరు పేటెంట్ పబ్లికేషన్స్ కావడం, మూడు రీసెర్చ్ ఆర్టికల్స్ని స్కోపస్ ఇండెక్స్ జర్నల్స్లో ప్రచురించినట్లు అంబేద్కర్ ఫౌండేషన్ ఉన్నతాధికారులకు వివరించారు. సాంకేతికతను, సామాజిక అవసరాలకు అనుసంధానం చేస్తూ, అంబేద్కర్ ఆలోచనలను సాకారం చేస్తున్న విధానం వివరించారు. కేంద్ర సామాజిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నారాయణ స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏయూ కేంద్రం పనితీరు ప్రగతిని వివరించారు. అదే విధంగా కేంద్రం నుంచి నిర్వహించిన 15 వైవిధ్యమైన కార్యక్రమాలను మంత్రికి స్వయంగా వివరించారు. డిజిటల్ ఇండియాను ఉపయుక్తంగా నిలుపుకుంటూ రూరల్ డెవలప్మెంట్ త్రూ డిజిటల్ ఎంపవర్మెంట్ అశంపై నిర్వహించిన కార్యక్రమాలను ప్రత్యేకంగా వివరించారు. ఏయూలోని అంబేద్కర్ చైర్ చేస్తున్న పరిశోధన, సమాజ అనుసంధాన కార్యక్రమాల పట్ల కేంద్ర మంత్రి అంబేద్కర్ ఫౌండేషన్ అధికారులు అమితమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం ఇదే విధమైన ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక మాధ్యమాల భూమిక కీలకం



**ఏయూ న్యూస్, జూన్ :** మత సామరస్యం, ప్రపంచ శాంతిని పెంపొందించడంలో సామాజిక మాధ్య మాల భూమిక ఎంతో కీలకమని పీస్ మెసేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరాజ్ ఉర్ రెహమాన్ అన్నారు. సామాజిక మాధ్యమాలలో మత విద్వేషాలను ఎదుర్కోవడం అంశంపై ఏయూ గాంధీ అధ్యయన కేంద్రం, సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా నిర్వహిం చిన పర్యాఫ్లో ఆయన పాల్గొని, ప్రసంగిం చారు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ అసత్య ప్రచారం, ద్వేషాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకుడు ఆచార్య చల్లా రామకృష్ణ మాట్లాడుతూ దేశ సమ గ్రాభివృద్ధికి ఐక్యతే సాధనంగా నిలుస్తుంది న్నారు. వివిధ మతాల మధ్య ఉన్న సారూప్య తలను ప్రచారం చేయడం. మత సహనాన్ని సిరాజ్ ఉర్ రెహమాన్ ను సత్కరిస్తున్న డాక్టర్ చల్లా రామకృష పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ సామాజిక మాధ్యమాలలో వస్తున్న నూతన విధానాలు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.కిషోర్, సుప్తీ సద్వీ, కె.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరాజన్ను కేంద్రం తరపున డాక్టర్ చల్లా రామకృష్ణ సత్కరించారు.

# సముద్రాలను సంరక్షించుకోవాలి

## ఏయూ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమం








**ఏయూ న్యూస్, జూన్ :** సముద్రాలను సంరక్షించాల్సిన బాధ్యతను యువత గుర్తించాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. ప్రపంచ సముద్రాల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బీచ్ రోడ్డులో తీరప్రాంత శుభ్రత కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులతో తీరంలో పేరుకున్న వ్యర్థాలను ఏరివేసారు. ఏయూ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులతో పాటు నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన జాతీయ సేవా పథకం వలంటీర్లు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కె బీచ్ నుంచి వైఎంసిఏ వరకు సాగర తీరంలో పేరుకుపోయిన దాదాపు 55 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను విద్యార్థులు ఏరివేసి జీవీఎంసీకి అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఆర్ విభాగాధిపతి ఆచార్య పి. జానకీరామ్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచ్యా ఎస్. హరనాథ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కాంక్రీట్ నిర్మాణాలపై అవగాహన సదస్సు

**ఏయూ న్యూస్, జూన్ :** వైజాగ్ లోకల్ చాప్టర్‌లోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో 'ప్రెస్ట్రెస్డ్ కాంక్రీట్ సంబంధిత నిర్మాణాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ప్రొఫెసర్ కె.శ్రీనివాసరావు, సివిల్ ఇంజినీరింగ్ విభాగం, ఆంధ్రా యూనివర్సిటీ సెక్రటరీ, ఐసిఐ వైజాగ్ చాప్టర్ సెమినార్ కన్వీనర్. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు పాల్గొని సదస్సును ప్రారంభించారు. ఈసందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ హెడ్ ప్రొఫెసర్ సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డి, వైజాగ్ చాప్టర్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి తదితరులు సదస్సులో ప్రశంగించారు. ఎత్తైన భవనాల నిర్మాణం మరియు లోతులో మట్టి నిలుపుదల సందర్భంలో నిర్మాణ మరియు జియో-టెక్నికల్ ఇంజనీరింగ్ రంగాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు.ప్రొఫెసర్ కె.శ్రీనివాసరావు సంప్రదాయ కాంక్రీటు నుండి ప్రీస్ట్రెస్డ్ కాంక్రీటు యొక్క పరిణామాన్ని వివరించారు.

# కాపీరైట్ చట్టంపై జాతీయ వెబ్‌నార్ ప్రవర్తన



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రాయూనివర్శిటీ సెంటర్ ఫర్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, డా. బి. ఆర్. అంబేద్కర్ లా కాలేజ్, ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా ఏఐ జనరేటెడ్ వర్క్స్- ఆథర్‌షిప్ అండ్ ఓనర్‌షిప్ అండర్ ది కాపీరైట్ యాక్ట్, 1957'పై ఒక రోజు జాతీయ వెబ్‌నార్‌ను నిర్వహించింది. ఐఐటీ ఏయూ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 862 మంది విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయవాదులు, ఐపీ నిపుణులు పాల్గొన్నారని తెలిపారు.కాపీరైట్ చట్టం, ఏఐ జనరేటెడ్ వర్క్స్ తదితర అంశాలు మానవ జీవితంపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయి అనే అంశంపై ప్రసంగించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జ్ఞానాన్ని సృష్టించిన వారికి, ఆవిష్కరించిన వారికి కొన్ని ప్రత్యేకమైన హక్కులు ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. మేధో హక్కుల పరిరక్షణలో కాపీరైట్ చట్టం ఉపయోగాన్ని తెలియజేసారు. ముఖ్యఅతిథి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ రచయితలు కళాకారులు డిజైనర్లు కంపోజర్లు ఇతర సృజనాత్మక వ్యక్తుల కాలాన్ని మేధస్సును పరిక్షించే దిశగా ప్రత్యేక హక్కులు అవసరాన్ని తెలియజేశారు. ఏఐ చాట్ జీపిటి చాట్ బోట్‌వంటి నూతన సాంకేతికతలు అవిర్భా వంతో ఎదురయ్యే కాపీరైట్ చట్టాల అవసరం నూత్రతన సవాళ్లను వివరించారు. అనంతరం నిర్వహించిన సాంకేతిక ప్రసంగాలలో భారత ప్రభుత్వ రిజిస్ట్రార్స్ ఆఫీ కాఫీరైట్ పూర్వ జాయింట్ సెక్రటరీ డాక్టర& జి.ఆర్ రాఘవేందర్ నూతనంగా ఏఐ సాంకేతిక ఆవిర్భావంతో ఎదురయ్యే సవాళ్లు చట్టపరమైన అంశాలను వివరించారు.

# వాలీబాల్ క్రీడాకారులకు అభినందన

## వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయ్‌మోహన్



**ఏయూ న్యూస్, జూన్ :** విద్యార్థులకు వ్యాయామం తప్పనిసరి అని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయ్‌మోహన్ అన్నారు. ఏయూ వాలీబాల్ కోర్టులో నెల రోజుల పాటు జరగుతున్న వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపును పర్యవేక్షించారు. అనంతరం శిక్షణ పొందుతున్న వాలీబాల్ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ క్రీడలకు వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సహకారం అందించడం జరుగుతుందని, ఇంటర్ యూనివర్శిటి క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు టి.ఎ. డి.ఎ కూడా సకాలం లో మంజూరు చేస్తున్నారన్నారు. క్రీడాకారులు గోల్డ్ మెడల్, సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాదించిన వారికి నగదు బహుమతిని అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి అభినందనలు తెలియజేసారు. యూనివర్శిటిలో వసుధ ఫౌండేషన్‌ను ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్‌వాలీబాల్ కోచింగ్ అందించడం జరుగు తుందన్నారు.



ఈసందర్భంగా డైరెక్టర్ ఆచార్య విజయమోహన్ ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోచ్ శివాజీరాజు, నాగయ్య, మల్లేష్, జోఫినింగ్, కోచ్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# జియో ఇంజినీరింగ్‌లో పేటెంట్ మంజూరు



**ఏయూ న్యూస్, జూన్ :** ముందస్తు వరద గుర్తింపు, రెస్క్యూ ఆపరేషన్‌ల కోసం భారత ప్రభుత్వం బహుళ-ఫంక్షనల్ కాస్ట్-ఎఫెక్టివ్ స్మార్ట్‌పోల్ కోసం పేటెంట్ మంజూరు చేసింది. ఈ వినూత్నమైన పనిని డాక్టర్ రాజేష్ దువ్వూరు జియో-ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ పి.జగదీశ్వరరావు మార్గదర్శకత్వంలో తన పరిశోధన నిర్వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా ఏప్రిల్, 2022లో పరిశీలన కోసం సమర్పించబడింది. జూన్ 5, 2023న మంజూరు చేయబడింది. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా-గోదావరి ప్రాంతంలో వరదల్లో మునిగిపోయిన దురదృష్టకర వ్యక్తులను గుర్తించే బహుళ-క్రమశిక్షణా పరిశోధన. ఈ సాంకేతికతలో, ఆహార సమయంలో వస్తువులను గుర్తించడానికి ఐఓటి ప్రారంభించబడిన సాధనాలు ఉపయోగించబడ్డాయి. ఐఓటి ద్వారా వాస్తవిక విశ్వసనీయ డేటాను పొందేందుకు ఎప్పటికప్పుడు పరిశోధన మార్గదర్శినితో సంప్రదించి పరిశోధకుడు ఈ పరికరాన్ని రూపొందించారు. ఈ పరికరంలో ఎయిర్‌వేద పొల్యూషన్ సెన్సార్‌ను అమర్చారు, ఇది కనిపించే ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్‌లతో అమర్చబడింది, ఇది పగలు మరియు రాత్రి సమయంలో ఒక ప్రాంతం యొక్క ఫోటోగ్రాఫిక్ చిత్రాలను సంగ్రహిస్తుంది. ఐఓటి పరికరం స్థానికంగా లభించే మెటీరియల్‌లతో రూపొందించబడింది, ఇది ప్రభుత్వ ఏజెన్సీలు ఉపయోగిస్తున్న సారూప్య సాంకేతికతల కంటే తక్కువ ఖర్చుతో కూడుకున్నది. కల్పిత ఇనుప టవర్‌ను సమాచారాన్ని పొందడం కోసం ఒక వ్యక్తి సులభంగా హాని కలిగించే ప్రాంతాలకు తీసుకువెళ్లవచ్చు. నిజసమయ డేటాను పొందడానికి జియో-డాంగిల్, ఎయిర్‌వేద మరియు సెన్సార్‌లు అమర్చబడ్డాయి. ఈ పరిశోధన యొక్క ప్రధాన లక్ష్యం వరద సమయంలో మానవ ప్రాణనష్టాన్ని తగ్గించడం. కృష్ణా,గోదావరి నదుల్లో పడవ బోల్తా పడి వందలాది మంది అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఘటనలు ఎన్నో జరిగాయి. పరిశోధకుడిచే రూపొందించబడిన ఐఓటి ఇది వరద నీటిలో తేలియాడే నిజ-సమయ డేటాను సంగ్రహిస్తుంది. ఈ సమాచారాన్ని సర్వర్‌కు పంపిస్తుంది. సంబంధిత కోఆర్డినేట్‌లను గుర్తించడం కోసం అదే డేటా ఎన్‌డిఆర్‌ఎఫ్ మ్యాప్‌లో ప్రదర్శించబడుతుంది సమీపంలోని ల్యాండ్‌మార్క్‌లు. ప్రమాదంలో ఉన్న మానవ జీవితాన్ని రక్షించడానికి అదే డేటా ఎస్‌డిఆర్‌ఎఫ్ లకు ప్రసారం చేయబడుతుంది. ప్రత్యేక నిర్దిష్ట లక్ష్యాలతో పరిశోధకుల బృందం పాల్గొని, నీటిపై తేలుతున్న వరద సంబంధిత లక్ష్యాలకు సంబంధించిన సమాచారాన్ని పూల్-అప్ చేయడానికి డేటాను సేకరించింది. ఈ అధ్యయన పరిశోధకుడు తన బృందంతో కలిసి తూర్పు-గోదావరి జిల్లా దేవీపట్నం మండలంలో కచ్చులూరు పడవ బోల్తా ప్రాంతాన్ని సందర్శించి, తన థీసిస్ వర్క్‌కు మద్దతుగా కొన్ని రీడింగులను తీసుకున్నారు. ఇది ఒక వినూత్నమైన పని, ఇప్పటి వరకు, ఈ రకమైన అల్గారిథమ్, ఐఓటి జియోస్పేషియల్ సాధనాలు ప్రపంచంలో ఎక్కడా రూపొందించబడలేదు అభివృద్ధి చెందలేదు. ఈ పని విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుండి దాఖలు చేయబడి మంజూరు చేయబడిన మొదటి పేటెంట్ డి. రాజేష్ పి. జగదీశ్వరరావు, జి. నరసింహారావు బి. సూరిబాబులను రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అభినందించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ పేటెంట్లు సాధించిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని అలాగే సమాజంలో గౌరవం ఉంటుందన్నారు.

# ఏయూలో ముగిసిన ఫుట్‌బాల్ శిక్షణ




**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ క్రీడా మైధానంలో నెలరోజుల పాటు ఫుట్‌బాల్ కోచింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టి. షారోన్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని సమ్మర్ కోచింగ్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా కోచ్ హిట్లర్ తోపాటు అదనపు కోచ్‌లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏయూ పూర్వవిద్యార్థిని రమకు జాతీయ స్థాయిఅవార్డు




**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు. న్యూఢీల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక ఎఫ్ఐపిఐ అవార్డ్సు 2022 లో గుమ్మళ్ల రమకు చమురు, గ్యాస్ పరిశ్రమలో ఉమెన్ ఎగ్జిక్యూటివ్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ఈ అవార్డును మంత్రి హార్దీప్ స్వారిజీ చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. జి రమ అవార్డు ఎంపికకు కారణం వృత్తి నైపుణ్యంలో విజయవంతమైన కెరీర్ మార్గంలో ప్రయాణించినందుకు ఈ అవార్డు దక్కింది. ఆమె ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ చదివారు. హెచ్‌పిసిఎల్ అనేక అనుబంధ సంస్థల బోర్డులలో డైరెక్టర్ తో సహా హెచ్‌పిసిఎల్‌లో అనేక సీనియర్ పోస్టులను నిర్వహించారు. మెహా ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్, సప్లై చైన్ మేనేజ్ మెంట్ తదితర విభిన్న రంగాలలో అత్యంత్య స్ఫూర్తి దాయకంగా పనిచేసారు. అవార్డి రమ వ్యాపార రంగంలో మంచి పరిపాలనా వేత్తగా పేరు సాదించారు. సమతుల్యతతో వృత్తి పరమైన వృత్తి మార్గాన్ని అనుసరించడంలో నాయకత్వలక్షణాలు కల్గి కృషి కి ఈ అవార్డు లభించింది. అవార్డీ రమ విశాఖపట్నం పోర్టు అథారిటీ మాజీ డిప్యూటి ఛైర్మన్ దివంగత వి. రొక్కం కుమార్తె ఏయూ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యాబ్యాసం చేసిన రమ ఏయూ పూర్వ విద్యార్థిగా జాతీయ స్థాయిలో అవార్డు లభించిన సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అవార్డీ రమను అభినందించారు. ప్రతిభా వంతులకు అవార్డులు వెదుక్కొంటూ వస్తాయని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. అవారీర్డీ రమను మిగతా ఉద్యోగులు, ఆదర్శంగా తీసుకుని పనిచేసినట్లు అయితే మంచి గుర్తింపు కల్గి అవార్డులు వస్తాయన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు ఆచార్య మోహన్‌వెంకటరామ్, ఏయూ పూర్వ విద్యార్థులు, పరిశోధకులు, విద్యార్థులు, అవార్డీ రమను అభినందనలు తెలిపారు.



## ముగిసిన పీజీ సెట్, పరీక్ష రాసిన 27,073 అభ్యర్థులు

### చివరి రోజు పీజి సెట్ కోడ్ ను ఆవిష్కరించిన రిజిస్ట్రార్ కృష్ణమోహన్

**ఏయూ న్యూస్, జూన్ :** ఎపిపిజిసెట్ 2023 ఈ నెల 10 వ తేదీన ముగిసింది. ఎపిపిజిసెట్-2023 ఈనెల 6 నుంచి 10 వరకూ జరిగాయి. ఈ సెట్ నిర్వణ భాధ్యతల ను ఎపిఎస్‌సిహెచ్ఇ ఆంధ్రవిశ్వవిద్యాలయంకు అప్పగించిందిని ఎపి పిజిసెట్ 2023 కన్వీనర్ ఆచార్య సిహెచ్‌వివిఎస్ భాష్కరరెడ్డి తెలిపారు. రోజుకు మూడు సీజన్స్‌లో పరీక్ష నిర్వహించడం జరిగిందని మొదటి సీజన్ 9.30 నుంచి 11 గంటల వరకు, రెండవ సీజన్ ఒంటి గంట నుంచి 2.30 వరకు, మూడవ సీజన్ 4.30 నుంచి 6 గంటల వరకు ఐదు రోజులు పాటు పిజీ సెట్ పరీక్ష నిర్వహించామన్నారు. ఎపిపిజిసెట్ మొదటి రోజు ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత పరీక్ష కోడ్‌ను ఆవిష్కరించగా చివరి రోజు పరీక్ష కోడ్ ను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ఆవిష్కరించారు. మొత్తం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య 30,500 కాగా పరీక్షకు హాజరైన అభ్యర్థులు 27,073 మంది గా తెలిపారు. 22 పాఠ్యాంశాల్లో 36 పరీక్ష సెంటర్లును ఏర్పాటు చేసామన్నారు. హైదరాబాద్‌లో ఒక సెంటర్ స్పెషల్‌గా ఏర్పాటు చేసామన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయా నికి అన్ని రకాల సదుపాయాలు ఉన్న నేపథ్యంలో ఎపిపిజిసెట్ 2023ని నిర్వహించేందుకు ఎపిఎస్‌సిహెచ్ఇ ఏయూకి అప్పగించిందన్నారు. పరీక్ష ఆన్‌లైన్ లో నిర్వహించామన్నారు.



## ఫిజిక్స్ విభాగం హెడ్‌గా శ్రీనివాసరావు



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫిజిక్స్ విభాగం హెడ్ గా డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు నియమిస్తూ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఉత్తర్వులు అందించారు. ఈసందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో నియమాక ఉత్తర్వులు అందుకున్న శ్రీనివాసరావు వర్సిటి నిబందనలు కు అనుగుణంగా పనిచేస్తానని, తనకు వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి ఇచ్చిన అవకాశం కు కృతజ్ఞతలు తెలియజేసారు. కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నిబంధనలు ప్రకారం బాద్యతలు స్వీకరించి తదుపరి ఉత్తర్వులు వెలివడే వరకు ఫిజిక్స్ విభాగం హెడ్ గా శ్రీనివాసరావు కొనసాగుతారు. ఇంతవరకు ఫిజిక్స్ విభాగంలో అధిపతిగా డి.బి వెంకటాద్రి బాద్యతలు నిర్వహిస్తున్నారు. ఈ బాద్యతలను శ్రీనివాసరావు నకు త్వరలో అప్పగించనున్నట్లు తెలిపారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha, Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422